# దీపావళి సిసింద్రీలు మినీ మినీ కథలు

# చేపలు



"యానాదయ్యా ఎవరు? నువ్వేనా?"

"అవున్సారు."

"ఇది నీవు పెట్టుకొన్న అర్జీ. ఇది ఆఫీసరు దగ్గరకి వెళ్ళాలంటే పది రూపాయలివ్వాలి."

"పది లేదు బాబు. రెండుంది.

"ఇది సంతనుకున్నావా బేరాలాడటానికి? పోవయ్యా" సుబ్బారావు కసురుకున్నాడు.

మరో వారానికి సుబ్బారావ్ పి. యఫ్. లోను ఎప్లైచేసి. యానాదయ్య ఇచ్చిన పది జేబులోవేసుకుని పక్కవూరులోని ఆఫీసులో కెళ్లాడు.

"మీరెన్నాళ్ళయింది ఎప్లైచేసి?"— రామారావ్ అడిగాడు.

"ఈమధ్యనే సార్" సుబ్బారావ్ జవాబు.

"ఎంతకి?"

"వెయ్యి"

"నూటికి పది మన మామూలు. ఏమంటారు?

"యస్జీవోను యస్జీవో తినటం అన్యాయం?

"సర్లె. నీతు లెవడికావాలి. షరా మామూలంటే కాగితం కదులుతుంది. అంతే."




## నువ్వూ - నేను

నేను —

నిరంతర సుందర దరహాసాన్ని
పసివాడని యవ్వన విలాసాన్ని
తీరమెరుగని శృంగార తరంగాన్ని

నువ్వు—

చీకటి కప్పేసిన చిరునవ్వువి
ఆకలి కొరికేసిన పరువానివి
విరిగిన స్వప్న శకలానివి

అయితే —

నేను "షో కేసు"లో బొమ్మను
నీవు ప్రాణం ఉన్న మనిషివి.

—సి. నారాయణరావు

రామారావ్ కి ప్రమోషన్ వచ్చే సమయం అది. అతడదేపనిగా కేజి ద్రాక్ష. డజన్ ఆపిల్స్ తీసుకొని శఠకోపాన్ని కల్సాడు. "కనీసం వన్ థౌజండ్ లేనిది పేపర్ మువ్ కావడం కష్టం బ్రదర్" అన్నాడు శఠకోపం తాపీగా.

మరి కొన్నాళ్ళకి శఠకోపం తన పని మీద హైదరాబాద్ వెళ్ళాడు. ఆయన బాస్ పరశురాం. పని కావాలంటే పదివేలివ్వాలి. ప్లస్ మర్యాద కోసం మూడుషెట్ ... ఏర్పాటు చేయమన్నాడు.

## ఆర్. శ్రీనివాసన్

పరశురాం తన కొడుకు ఉద్యోగం కోసం ఢిల్లీ వెళ్ళాడు. ఏభై వేలు ఇస్తే వెంటనే ఆర్డర్స్ పట్టుకు పోవచ్చునన్నాడు ప్రీతం సింగ్- రెండో రౌండులో రెండు పెగ్గులేసుకుంటూ.

మరునటి రోజు రాత్రి ప్రీతం సింగ్ తన ప్రియతమ నాయకుడ్ని విందుకి ఆహ్వానించాడు. సురేఖ స్పాట్ లైట్ వెలుగులో దిగంబరంగా నృత్యంచేసింది. ఓ అరగంట గడిచాక - సవినయ పూర్వకంగా రెండు లక్షలు సమర్పించి తన పని చేసి పెట్టమని సింగ్ విన్నవించుకున్నాడు.

ప్రజానాయకుడు చిరునవ్వు దొంతర్లతో తల పంకించాడు.

ఆ మరునటి రోజు రాత్రి ప్రజా నాయకునికి పనిపడింది. ఆయన పది లక్షలు బ్రీఫ్ కేస్‌లో పెట్టుకొని ఓ మహా పురుషుడ్ని కల్సి ..... ..... ..... ..... ..... ..... .....

చిన్న చేపని పెద్ద చేప—పెద్ద చేపని ఇంకా పెద్దచేప— ఇంకా పెద్దచేపని మరీ పెద్ద చేప—ఆ-పెద్ద చేపని మరీమరీ పెద్ద చేప—దాన్ని ఇంకోటి..... ..... .....